W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
2-2-2026

## కేసీఆర్‌ను సిట్ విచారించడంపై భగ్గుమన్న బీఆర్ఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా: కాంగ్రెస్ సర్కార్ కుట్రలను తిప్పి కొడతామని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న కక్షసాధింపు చర్యలకు వ్యతిరేకంగా ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సమరశంఖం పూరించింది. తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ను విచారణ పేరుతో సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.



02



# సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీలను స్వీప్ చేయాలి

**మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**

సత్తుపల్లి, మహా



09

సత్తుపల్లి పట్టణంలోని మాధురి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సత్తుపల్లి మరియు కల్లూరు మున్సిపాలిటీల ఎన్నికల సన్నాహక సమావేశం భారీ జనసందోహం నడుమ జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్, రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ , ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ ఇతర రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు కొండా సురేఖ మాట్లాడారు.శాస్త్రీయంగా నిర్వహించిన సర్వేల ఆధారంగానే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు.



09

## అశ్వారావుపేట మునిసిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**అభివృద్ధి జరగాలంటే అధికారపార్టీతోనే సాధ్యం: మంత్రి కొండా సురేఖ**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ ప్రజలను కోరారు. అశ్వారావుపేట శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిపిఎం పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు

## గోదావరి తీరాన 'గండి' దందా

బూర్గంపహాడ్ మహా
గోదావరి నది తీరంలో ఇసుక దొంగల ఆగడాలు పరాకాష్టకు చేరుకున్నాయి. అధికారుల కళ్లు గప్పి, నిబంధనలను తుంగలో తొక్కుతూ కోయగూడెం పంచాయతీ పరిధిలో ఏకంగా నాల్గవ కొత్త గండి (దారి) కొట్టారు. ఒకరిద్దరు వ్యక్తుల స్వార్థం కోసం ఏకంగా గ్రామాన్నే బలిపెట్టేలా సాగుతున్న ఈ దందాపై స్థానికులు నిప్పులు చెరుగుతున్నారు.లు, మహిళలు, పేదలు, యువతకు మేలు చేసే అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.





# రౌడీయిజాన్ని అరికట్టాలి

**ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్..**
**కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణకు ఘన సన్మానం**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** భద్రాద్రి జిల్లా కేంద్రంలోని శాంతిభద్రతలను పరిరక్షించడంలో భాగంగా ముఖ్యంగా రౌడీయిజాన్ని అరికట్టాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. బదిలీపై కొత్తగూడెం వచ్చిన నూతన డిఎస్పి ఆదినారాయణను ఆదివారం డీఎస్పీ కార్యాలయంలో మద్దెల శివకుమార్ బృందం మర్యాదపూర్వకంగా పూల బొకేతో స్వాగతించి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ కొత్తగూడెం ప్రజలు ముఖ్యంగా మాలాంటి సామాజిక అభ్యుదయవాదులు, సమర్థత గల అధికారులకు ఎప్పుడూ అండగా ఉంటారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ముఖ్యంగా ప్రతి ఏరియాలోను తాగుడు మూకల అల్లర్లు అందరిలో న్యూసెన్సు గ్రూపు తగాదాలు రౌడీయిజం గుడుంబా లిక్కర్ మాఫియా ల్యాండ్ మాఫియాను అరికట్టాలన్నారు. ఈవ్ టీజింగ్ మట్కా మాఫియా బలహీన క్షణంలో యువతి యువకులలో ఆత్మహత్యలు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం లాంటి ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని వాటన్నిటిని ప్రత్యేక శ్రద్ధతో అరికట్టాలని అందుకు ప్రజల నుండి మా సహకారం ఎల్లప్పుడూ మీకు ఉంటుందని తెలియజేశారు. ఈ స్వాగత సత్కార అభినందన కార్యక్రమంలో నూతన డిఎస్పి ఆదినారాయణ, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటు సంఘ నాయకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లిశంకర్, వైద్యవిద్వాన్ డాక్టర్ తమ్మల్ల జోసెఫ్, ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ను వీడి బిజెపిలో చేరిక


**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన భూక్య రమేష్**

**జూలూరుపాడు, మహా:** మండల పరిధి కాకర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణంశెట్టి గోపాలరావు, పాతర్లపాటి నవీన్, వాసినేని ఉపేంద్ర లు కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపి పార్టీలో ఆదివారం చేరారు. గ్రామానికి చెందిన కర్నాటి వీరభద్రం చొరవతో భారతీయ జనతా పార్టీ లో చేరిన వీరికి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బిజెపి మోడీ కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రజా రంజక పాలన సాగిస్తుందని అన్నారు. దేశంలో అనేకరకాల ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, ఆ ఫలాలన్నీ మారుమూల పల్లెల్లో ప్రతి గడపకు చేరుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, ఉపాధ్యక్షుడు బాలకిషన్, యువమోర్చ అధ్యక్షుడు రాంబాబు, గిరిజన మోర్చా అధ్యక్షుడు రవి, కార్యదర్శి బాబూలాల్, సోషల్ మీడియా కన్వీనర్ చరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ జోలికొస్తే ఖబడ్దార్

- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర
- కాంగ్రెస్కు వ్యతిరేకంగా కదిలిన గులాబీ దండు
- కేసీఆర్‌కు సిట్ నోటీసులపై నిరసన జ్వాలలు
- పాలకేంద్రం నుండి తెలంగాణ భవన్ వరకు బైక్ ర్యాలీ





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కాంగ్రెస్ సర్కార్ కుట్రలను తిప్పి కొడతామని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న కక్షసాధింపు చర్యలకు వ్యతిరేకంగా ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సమరశంఖం పూరించింది. తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ను విచారణ పేరుతో సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమం లక్ష్మీదేవిపల్లి మండలం పాల కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై ముర్రేడు బ్రిడ్జి, పాత బస్ డిపో, గణేష్ టెంపుల్, సూపర్ బజార్ ఏరియా, రైల్వే అండర్ బ్రిడ్జి, బస్టాండ్ చౌరస్తా, అంబేద్కర్ సెంటర్ (పోస్ట్ ఆఫీస్ ఏరియా), జీవీ మాల్, విద్యానగర్, చుంచుపల్లి పాన్ మహల్ మీదుగా రైటర్ బస్తిలో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ చేరుకుంది. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ తెలంగాణ అస్థిత్వానికి ప్రతీక అయిన కేసీఆర్ ను లక్ష్యంగా చేసుకుని చేస్తున్న ఈ దాడులను బీఆర్ఎస్ శ్రేణులు తాను తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. తప్పుడు కేసులతో విచారణల పేరుతో కేసీఆర్ ను ఇబ్బంది పెట్టడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి కేవలం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధించడమే ధ్యేయంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ర్యాలీ ద్వారా గట్టి హెచ్చరిక అన్నారు. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదని తెలంగాణ కోట్లాది మంది గుండె చప్పుడన్నారు.

**కాంగ్రెస్ జిమ్మిక్కులు సాగనివ్వం: మాజీ మంత్రి వనమా..**

కాంగ్రెస్ జిమ్మిక్కులను సాగనివ్వమని మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు హెచ్చరించారు. కాంగ్రెస్ సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో మండిపడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తప్పిదాలు అక్రమాలు బయటకు వచ్చినప్పుడల్లా ప్రజల దృష్టిని పక్కకు మళ్లించేందుకు ప్రధాన ప్రతిపక్షానికి చెందిన నాయకులపై "సిట్" ప్రయోగిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకులు కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణుల పట్ల రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరుపై నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఉన్న మేడిగడ్డ వద్ద పిల్లర్లు కుంగిపోయాయంటూ, ఈ-ఫార్ములా కారు రేసింగులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ప్రధాన ప్రతిపక్షానికి చెందిన నాయకులను విచారణ చేసి ఇబ్బందులు పెట్టడం సహించరానిదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అనేది ప్రభుత్వ పాలనలో అంతర్భాగం అని భద్రతకు సంబంధించిన అంతర్గత అంశమని, ఏ పార్టీ అధికారంలో ఉన్నా కొనసాగుతుంటాయని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మంచి ఫలితాలు సాధించడం, మునిసిపాలిటీల్లో కూడా భంగపాటు తప్పదేమేనన్న భయంతో రేవంత్ రెడ్డి "డైవర్షన్ పాలిటిక్స్" ఆడుతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ నాయకులకు పాలన చేతగాక తమ అసమర్థను కప్పిపుచ్చుకునేందుకు సిట్ పేరిట అనవసర రాద్ధాంతం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలు చాలా తెలివైన వారని కాంగ్రెస్ సర్కార్ తీరును నిశితంగా గమనిస్తున్నారని ఈ మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఘన విజయం చేకూర్చి అధికార పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడం తథ్యమని ధీమాగా చెప్పారు. ఈ నిరసన ర్యాలీలో రాష్ట్ర ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా, కేసీఆర్, బీఆర్ఎస్ కు అనుకూలంగా గులాబీ శ్రేణులు పెద్ద పెట్టున నినాదాలిచ్చారు. ఈ నిరసన కార్యక్రమాల్లో మాజీ మంత్రి వనమా కుమారుడు రాఘువ, బీఆర్ఎస్ నాయకులు కాపు సీతామహాలక్ష్మీ, శాంతి నాయక్, కనకేష్ పటేల్, రాజు గౌడ్, నవతన్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం

## సీఎం తీరు ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ట.. రాష్ట్రాన్ని తెచ్చిన మహా నాయకునికి సీట్ నోటీసులా?.. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ధ్వజం

**పినపాక, మహా:** బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ మహాత్ముడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సీట్ నోటీసులు జారీ చేయడంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఫైర్ అయ్యారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సీఎం రేవంత్ డౌన్ డౌన్ అంటూ నినదించారు. మణుగూరు పట్టణంలో బీ ఆర్ ఎస్ పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గో ని మాట్లాడారు. ప్రభుత్వ అవినీతి, అసమర్ధత,నయవంచనను కప్పి పుచ్చుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ రథసారధి కేసీఆర్ కి ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇచ్చిందని ... ఇది రాజకీయ కక్ష అని విమర్శించారు. ఇది ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ట అని మండిపడ్డారు.కేసీఆర్ కి నోటీసులు ఇవ్వడం ముమ్మాటికీ డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే అన్నారు. సీఎం ?రేవంత్ రెడ్డి ఇప్పటికైనా చిల్లర డ్రామాలు మాని ప్రజలకిచ్చిన హామీలు, పరిపాలన పై దృష్టి పెడితే మంచిదని హిత బోధ చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని బొగ్గు కుంభకోణం, ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చలేని తమ అసమర్ధతను, వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేధిస్తున్నది. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని అక్రమ కేసులు బనాయించినా ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదు అని స్పష్టం చేశారు. పోలీసులు ...ప్రభుత్వం చేతుల్లో కీలుబొమ్మలుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పోలీసులు గుర్తుంచుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బీ ఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.













# విద్య జీవితాన్ని మార్చే ఆయుధం

## కలెక్టర్ జితేష్ పాటిల్





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** విద్య జీవితాన్ని మార్చే ఆయుధం అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. ఆదివారం జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 షెడ్యూల్డ్ కులాల వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న 212 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులను కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరణ గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య అనేది జీవితాన్ని మార్చే ప్రధాన ఆయుధమని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. 10వ తరగతిలో వచ్చే మార్కులు మాత్రమే జీవిత విజయానికి కొలమానం కాదని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి సమాజంలో స్థిరపడినప్పుడే నిజమైన విజయాన్ని పొందినట్టు అవుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ సమయపాలన పట్టుదల వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వము ఎస్సీ విద్యార్థుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వార్డెన్ల సూచనలను పాటిస్తూ నిరంతర కృషితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ ప్రేరణ, శిక్షణ తరగతుల ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి మెరుగైన విద్యా ఫలితాలు సాధించేందుకు దోహదపడుతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం సబ్జెక్టు నిపుణులు విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన ముఖ్యమైన బోధన అంశాలపై శిక్షణ అందించారు. ప్రతి సబ్జెక్టులో ముఖ్యమైన అధ్యాయాలు ప్రశ్నల రూపకల్పన సమయ నిర్వహణ పరీక్షలలో మార్కులు ఎలా సాధించాలనే అంశాలపై వివరంగా బోధించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించే విధంగా మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎ.శ్రీలత, సహాయ సంక్షేమ అధికారులు కొప్పుల హనుమంతరావు, సిహెచ్.అక్షయ్, జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆర్.వి.ఆర్. ప్రసాద్, నరసింహారావు, సాయి చరణ్, నాగలక్ష్మి, బోధన సిబ్బంది తారాచంద్, మోహన్ రావు, దస్తగిరి, బి.వి.ఎల్. కుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో ఖాళీ పోస్టుల భర్తీకి వ్రాత పరీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ ఎగ్జిక్యూటివ్(ఈ అండ్ఎం) (ఈ1-గ్రేడ్), జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ (ఈ1-గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించారు. సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్‌సి ఏజేఎం మురళీధర రావు, హెచ్ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్ పర్యవేక్షించారు. పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాలరావు, డివైపిఎం డి.నాగేశ్వరరావు, విజిలెన్స్ ఆఫీసర్లు బి.సమ్మయ్య, కే.రామకృష్ణ, సీనియర్ పిఓ పి.కాంతారావు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**కారేపల్లి, మహా :** ఆపదలో ఉన్న వారికి రక్తం ఇవ్వటం ద్వారా ప్రాణాలు కాపాడిన వారు అవుతారని కారేపల్లి మండల ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మిరాజు అన్నారు. ఆదివారం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ అవరణంలో తలసేమియావ్యాధి గ్రస్తులకు సర్పంచ్ వరలక్ష్మిరాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈశిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధి గ్రస్తులకు నిత్యం రక్తం ఎక్కించటం అవసరమన్నారు. వారికి ఆరోగ్యవంతులైన వారు రక్తం దానం చేయటం ద్వారా వ్యాధిగ్రస్తుల జీవితాన్ని పెంచి ప్రాణదాతలు అవుతారన్నారు. ఉసిరికాయలపల్లి పంచాయతీలో అభివృద్ధితో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ ప్రజల అభిష్టాం మేరకు ప్రజారంజక పాలన అందిస్తామన్నారు.







# పాలన చేతకాక ప్రజల దృష్టిని మళ్లిస్తున్న సర్కార్

## హామీలు అమలులో రేవంత్ విఫలం.. "సిట్" నోటీసులను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు నిరసన

**జూలూరుపాడు, మహా:** పాలన చేతకాక, హామీలు అమలు చేసే తెలివిలేక, రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ కుట్రలు చేస్తోందని బిఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి ఫోన్ ట్యాపింగ్ అనే అక్రమ కేసులో నోటీసులు ఇచ్చి "సిట్" విచారణకు పిలవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఆదివారం జూలూరుపాడు మండలం కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం చంద్రుగొండ క్రాస్ రోడ్ ప్రధాన రహదారి పై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు చాపలమడుగు రామ్మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకాక, హామీలను అమలు చేసే తెలివి లేక, రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించేందుకు కెసిఆర్ పై కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం విఫలం చెందిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై కక్ష సాధింపు చర్యలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండెపూడి ఉప సర్పంచ్ బాదావత్ నరేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యదలపల్లి వీరభద్రం, దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, తాళ్లూరి రామారావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, పదిమల రాంబాబు, బోడా భోజ్యా, రామకృష్ణ, పోతురాజు రామారావు, బుడిపూడి ప్రభాకర్, మోదుగు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.







## పుట్టి నరసింహారావుకి ఆర్థిక సహాయం అందజేత

**బూర్గంపహాడ్ మహా:** నిరుపేద కుటుంబాలకు చేయూత ట్రస్ట్ అండగా నిలబడుతుందని ట్రస్ట్ గౌరవాధ్యక్షులు కె వెంకటేశ్వర్లు(కేవీ) అన్నారు. బూర్గంపాడు మండలం మొరం పల్లి బంజరు గ్రామానికి చెందిన పుట్టి నరసింహారావు కు ఆదివారం బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పుట్టి నరసింహారావు జీవనోపాధి కోసం తాపీ పని నిమిత్తం హైదరాబాదులో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం అనుకోకుండా ప్రమాదం జరగడంతో ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోయాయి. కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని భద్రాచలం ప్రైవేట్ ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ కింద అడ్మిషన్ చేయించి వైద్యం అందిస్తున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో పూట గడవడానికి ఇబ్బంది పడుతున్న వేళ కనీసం ఖర్చులకు కూడా డబ్బులు లేకపోవడంతో చేయూత ట్రస్టు వారిని సహాయం అడగడంతో వెంటనే స్పందించిన చేయూత ట్రస్టు ఆదివారం మూడువేల రూపాయలను భద్రాచలం ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రుడికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి చేయూత ట్రస్టు ఎన్నో నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా విద్య వైద్య రంగాలలో ప్రధానంగా నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ సేవలందిస్తుందని మానవసేవే మాధవ సేవ అనే పదానికి భావం చెప్తూ అభాగ్యులకు అండగా నిలబడుతుందని అన్నారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, ట్రస్ట్ కుటుంబ సభ్యులు సెనగ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సిట్ విచారణ పేరుతో కెసిఆర్‌పై కక్ష సాధింపులు





**బూర్గంపహాడ్ మహా:** భారత రాష్ట్ర సమితి అధినాయకత్వం మరియు జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు, ఆదివారం నాడు బూర్గంపాడు మండల కేంద్రంలో లితెలంగాణ బాపు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిట్ విచారణ పేరుతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని నిరసిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమలులో విఫలమైంది , అదే విధంగా మహిళలకు 2500 రూపాయల గౌరవ వేతనం, రైతులకు రైతు బంధు, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ తో ఉద్యోగాల నోటిఫికేషన్లు , బాలికలకు స్కూటీలు ,నవ వధువులకు కళ్యాణ్ లక్ష్మి భరోసా కింద తులం బంగారం వంటి అనేక ముఖ్యమైన పథకాల అమలు మరిచిపోయి సబండ వర్గాలను మోసం చేసిన రేవంత్ రెడ్డి మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను తప్పుదోవ పట్టించాలని దురుద్దేశంతో ఫోన్ టాపింగ్ వ్యవహారం అంటూ అధినాయకత్వంపై సిట్ విచారణ పేరుతో కక్ష సాధింపులకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుషత్వాన్ని ఎండగడుతూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి నాయకులు మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి , పొడియం నరేంద్ర, కె వి రమణ , ఇసంపల్లి వెంకటేశ్వర్లు, వలదాసు సాలయ్య , తోకల శ్రీను , పాటి అశోక్ వార్డు సభ్యులు, ఖాదర్ ,టిప్పుసుల్తాన్ ఆటో యునియన్ అధ్యక్షులు సారపాక భూక్యా క్రిష్ణ, సుదర్శన్ , సుబ్బారావు,చిట్టా సతీష్ , శ్రీను,విజయ్,రాము,కుమార్ నాగరాజు పాల్గొన్నారు

# కక్ష్య సాధింపు రాజకీయాలు మానుకోవాలి



**దమ్మపేట ,మహా:** ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రతిపక్ష హోదాలో ప్రశ్నిస్తున్న బి.ఆర్ .ఎస్. నాయకుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష్య సాధింపులు మానుకోవాలని అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యకర్తలు ,నాయకులు మండల పార్టీ అధ్యక్షులు దొడ్డా రమేష్ అధ్యక్షతన నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేశారు. పట్టణ పురవీధుల్లో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు నశించాలంటూ ,డౌన్ డౌన్ రేవంత్ సర్కార్ అంటూ ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలు నినాదాలు చేపట్టారు. దమ్మపేట నుండి మందలపల్లి వరకు బైక్ ర్యాలీలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ విజయాన్ని తట్టుకోలేకనే తమ నాయకులు కె.సి.ఆర్.ను సిట్ విచారణ పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలేని కాంగ్రెస్ ప్రభుత్వం ,ప్రజలముందుకు ఎలా రావాలో తెలియక ,ప్రతిపక్ష పార్టీల ను భయాందోళనకు గురిచేస్తున్నాయని ,వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తమ సత్తా చాటుతుందన్నారు. కెసిఆర్ ,కెటిఆర్ ,హరీష్ రావు లపై సిట్ విచారణ పేరుతో అవమానించడం హేయమైన చర్యగా తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో .. వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరావు,నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం,మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసు బాబు,యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు,నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు,సర్పంచ్ లు కొమరం సుశీల,యాట్ల రామదాసు,ఊప సర్పంచ్ రామకృష్ణ,మహేష్,మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, మండల నాయకులు జలగం వాసు,తుమ్మల లక్ష్మణరావు,సోయం రాజబాబు,అబ్దుల్ జిన్న,పాస్యం ప్రసాద్,సోడెం గంగరాజు,కృష్ణ,కోర్స వెంకటేశ్వరావు,మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన వెంకటేశ్వరావు, నారాం రాజు,ఎస్ సి సెల్ నాయకులు మద్దెల పుల్లారావు,కార్మిక సంఘం నాయకులు గాజుబోయిన శ్రీనివాసరావు (ఆటో )కొలికపోగు ధర్మ,వార్డు సభ్యులు ఉయ్యాల లక్ష్మీనారాయణ,దారా రాము,రూప రాంబాబు,బండి ప్రసాద్, నాగయ్య,కాకా ప్రసాద్,శేషాద్రి,ముత్తు,సున్నం నరేంద్ర,వల్లెపు నాగేశ్వరావు,మడిపల్లి పోలయ్య, తోగర్త వెంకటేశ్వరావు,పిట్టల లాలు,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం

## హాజరైన వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.





**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం భీక్యాతండాలోని శ్రీ లక్ష్మితిరుపతమ్మతల్లి ఆలయంలో ఆదివారం కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. లక్ష్మితిరుపతమ్మతల్లి, గోపయ్య స్వాములకు కళ్యాణం జరిపించారు. అనంతరం తిరుపతమ్మ మాలధారులకు ఇరుముడికార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి కళ్యాణోత్సవానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ హాజరైనారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త అజ్మీర కృష్ణ మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు. ఈకార్యక్రమంలో అప్పాయిగూడెం, గుంపెళ్లగూడెం సర్పంచ్‌లు దండు ప్రవీణ్, గుగులోత్ కృష్ణవేనివీరునాయక్, ఉపసర్పంచ్‌లు లాలు, గ్రామపెద్దలు అజ్మీర వీరన్న, వాంకుడోత్ విజయ్, జర్పల ప్రసాద్, గుగులోత్ హారు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు గురు శిష్య హస్తశిల్ప శిక్షణ కార్యక్రమం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో ఏర్పాటు చేసిన నాయకపోడు మాస్కుల తయారీ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనిట్‌లో తయారవుతున్న నాయకపోడు మాస్కుల తయారీ ప్రక్రియను పరిశీలించి కళాకారులతో పరస్పరంగా మాట్లాడి వారి అనుభవాలు సమస్యలు అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదారం గ్రామంలో తయారవుతున్న నాయకపోడు మాస్కులు నాయకపోడు సంస్కృతి, సంప్రదాయ కళలకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చాయని తెలిపారు. ఈ సంప్రదాయ హస్తకళను పరిరక్షిస్తూ మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పాటు, మండలంలో ఉన్న నాయకపోడు నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో “గురు--శిష్య హస్తశిల్ప శిక్షణ కార్యక్రమం”ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభమవుతుందని తొలి దశలో 30 మంది నాయకపోడు నిరుద్యోగ యువతీ యువకులతో రెండు నెలలపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణకు హాజరయ్యే ప్రతి శిక్షణార్థికి రోజుకు రూ.300 చొప్పున స్కాలర్‌షిప్ అందజేయబడుతుందని తెలిపారు. శిక్షణ కాలంలో సంప్రదాయ నాయకపోడు మాస్క్ తయారీతో పాటు నాణ్యత మెరుగుదల ఆధునిక డిజైన్‌లు మార్కెటింగ్ అంశాలపై కూడా ప్రాయోగిక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన అనంతరం శిక్షణార్థులు స్వయం ఉపాధి ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంప్రదాయ హస్తకళలకు మార్కెట్ అవకాశాలు పెంచడంతో పాటు స్థానిక యువతకు స్థిరమైన ఉపాధి కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డీఆర్‌డీఏ నుంచి ఏపీఎం ఆర్.ఉపేందర్ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. మాస్టర్ క్రాఫ్ట్ పర్సన్ అంజన్ కుమార్ శిక్షణను అందిస్తారని, గురు శిష్య విధానంలో ప్రాయోగికంగా నైపుణ్యాలు నేర్పిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ క్రాఫ్ట్ పర్సన్ అంజన్ కుమార్, డీఆర్‌డీఏ ఏపీఎం రామ్ కుమార్, సీసీ ఉపేందర్, మాస్క్ తయారీ యూనిట్ సభ్యులు తదితరులు

# సీఐ కరుణాకర్ కు విరిగిన చెయ్యి



**ఖమ్మం,మహా:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ను సిట్ అధికారులు విచారించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమం ఆదివారం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘటనలో వన్ టౌన్ సీఐ కరుణాకర్ చేయి విరిగింది. ఇల్లెందు క్రాస్ రోడ్ లో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధపడ్డారు. అయితే బీఆర్ఎస్ కేడర్ చర్యను సీఐ కరుణాకర్ నిలువరించేందుకు ప్రయత్నించారు.ఈ సందర్భంగా పోలీసులకు, బీఆర్ఎస్ కేడర్ కు మధ్య తోపులాట జరిగింది. ఈ పరిణామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తోసివేయడంతో కిందపడిన సీఐ కరుణాకర్ చేయి విరిగింది. చికిత్స కోసం కరుణాకర్ ను ప్రయివేట్ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. సీఐ విధులకు ఆటంకం కలిగించి, అతన్ని గాయపర్చారనే అభియోగంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నాయకులపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తున్న సమాచారం ధ్రువపడాల్సి ఉంది



# ఉత్తమ అవార్డు అందుకున్న జవాన్

**కారేపల్లి, మహా:** దేశ సరిహద్దులో ప్రజల భద్రతకు ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న సశస్త్ర సీమాబల్(ఎస్ ఎస్ బీ) జవాన్ గా పని చేస్తున్న కారేపల్లి మండలం గుంపెళ్ళగూడెంకు చెందిన దారావత్ వీరు అవార్డు అందుకున్నారు. వీధి స్థాయిలో ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన అందించిన నిష్ఠావంతమైన సేవలకు గుర్తింపుగా ప్రశంస పత్రం మరియు ప్రత్యేక పురస్కారంను ఆర్మీ అధికారులు అందజేశారు. ఈసందర్భంగా గుంపెళ్లగూడెంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎసఎస్బీ జవాన్ దారావత్ వీరు సేవలను సర్పంచ్ గుగులోత్ కృష్ణవేణి వీరునాయక్ కొనియాడారు. దేశరక్షణలో గుంపెళ్ళగూడెంకు చెందిన యువకులు ఎందరో భాగస్వాములుగా ఉన్నారని వారిత్యాగాలు వెలకట్టలేనివని, వారు గ్రామానికి గర్వకారణమన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉద్యోగ సంఘ ప్రతినిధులు గుగులోత్ శంకర్, బానోత్ వీరన్న, బానోత్ రమేష్ (ఆర్మీ) గ్రామ పెద్దలు గుగులోత్ వీర బాబు, లకావత్ రాము తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

- కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- వెంటనే సీట్ విచారణ నిలిపివేయాలి
- బీఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు

**చర్ల,మహా:** తెలంగాణ మహాత్ముడు, ప్రత్యేక రాష్ట్ర సాధకుడు, మాజీ సీఎం కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుం దని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మండిపడ్డారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం చర్ల మండలంలోని తెగడ గ్రామంలో దొడ్డ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాజీ సీఎం కెసిఆర్ కి సిటీ నోటీసులు ఇచ్చి పనికి రాని ఫోన్ ట్యాపింగ్ కేసును అడ్డు పెట్టుకొని కక్ష సాధింపు చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 14 సంవత్సరాలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రని సాధించిన కెసిఆర్ అపర భగీరదుడు అయిన కెసిఆర్ పై తప్పుడు కేసులు పెట్టి వారి కుటుంబ సభ్యుల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వం చేస్తున్న అనైతిక పనులు అన్నీ గమనిస్తున్నారని అన్నారు.



కెసిఆర్ ప్రజల గుండెల్లో నిల్చిపోన వ్యక్తి రాబోయే కాలంలో ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ కి బుద్ధి చెప్పుతారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెగడ సర్పంచ్ మురలీకృష్ణ గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మామిడి రాజు రాంప్రసాద్ యస్ టి సెల్ కార్యదర్శి కారం కన్నారావ్ యసి సెల్ అధ్యక్షుడు కొంబత్తి రాము యస్ కె సాదిక్ పెద్ద మిడిసిలేరు సర్పంచి బెండబోయిన సుహాసిని సోషల్ మీడియా పంజా రాజు మండల బిఆర్ యస్ పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను వేధించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమా

- కారేపల్లిలో బీఆర్ఎస్ రాస్తారోకో..
- రెండేళ్లలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం
- కేసీఆర్‌పై కాంగ్రెస్ కక్ష సాధింపుపై నిరసన



**కారేపల్లి, మహా :** తెలంగాణ సాధకుడు మాజీ సీఎం కేసీఆర్ కుటుంబాన్ని ఏది చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమా కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ ఆదివారం బీఆరఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం–ఇల్లందు ప్రధాన రహదారి కారేపల్లి క్రాస్ రోడ్‌లో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోతో కారేపల్లి క్రాస్ రోడ్‌లో మూడు వైపుల వాహనాలు భారీగా నిలిచాయి. రాస్తారోకో వద్దకు ఎస్సై బైరు గోపి వచ్చి బీఆరఎస్ నాయకులతో మాట్లాడి రాస్తారోకో విరమింపజేశారు. ఈసందర్భంగా మాజీ జడ్పిటిసి ఉన్నం వీరేందర్ మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాని ప్రతి పక్షనాయ కులపై కక్షసాధింపుకు పాల్పడుతుం దన్నారు. రైతులకు యూరియా సరఫరాలో కాంగ్రెస్ విఫలమైందని, రైతు భరోసా, రుణమాఫీ ఊసు ఎత్తటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిన తరుణంలో ప్రజల దృష్టిని మరలించే కుట్రలో భాగంగా కేసీఆర్‌ను సిట్ విచారణకు నోటీసు లు జారీ చేసిందని ఆరోపించారు. మున్సిఫల్ ఎన్నికల లో దొడ్డిదారిన గెలవటానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం బీఆర్ఎస్ క్యాడర్‌ను భయభ్రంతులకు గురి చేస్తుందన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చేప్పే సమయం అసన్నమైందన్నారు. ఈకార్య క్రమంలో ముత్యాల సత్యనారాయణ, జగన్, కొత్తతండా సర్పంచ్ దారావత్ మంగీలాల్, నాయకులు తాతా వెంకటేశ్వర్లు, బానోత్ రాందాస్, జర్పల హచ్చు, బానోత్ శంకర్, బానోత్ మోహన్, డొంకెన రవీందర్, మణి కొండ నాగేశ్వరరావు, రామారావు, పాలిక వీరస్వామి, పాల్గొన్నారు.

## కక్షపూరితంగానే కేసీఆర్‌కి సిట్ నోటీసులు: కాయం శేఖర్

**పినపాక, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేస్తుందని పినపాక మండల బీ ఆర్ ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కాయం శేఖర్ ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీస్ ఇవ్వడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూఆదివారం మండల పరిధి అమరారంలో బీ ఆర్ ఎస్ నాయకుల తో కలిసి ధర్నా నిర్వహించారు .ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టం సాధించిన తెలంగాణ బాపు పైన సిట్ విచారణ పేరుతో రాజకీయ కక్ష సాధింపు చేస్తున్నారాని మండిపడ్డారు. రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వనికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగిలి పల్లి నరసింహారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్వంచ దివాకర్ . కొట్టేశీ ప్రసాద్. సోయం సుదర్శన్. పోలిబోయిన నరేష్. తాటి సందీప్. యాలం మల్లయ్య. ఎండి యాకూబ్. తోలెం సాగర్. కలేటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ann తెలుగు




# గోదావరి తీరాన 'గండి' దందా

- మాఫియా గుప్పిట్లో కోయగూడెం!
- ఐటీసీ గోడ పక్కనే 4వ అక్రమ దారి..
- రాత్రి 10 దాటితే చాలు ట్రాక్టర్ల గర్జన!
- వరద వస్తే గ్రామం మ్యాప్‌లో ఉండదేమోనని ప్రజల ఆవేదన
- పీడీ యాక్ట్‌కు అధికారుల సిద్ధం

**బూర్గంపహాడ్ మహా:** గోదావరి నది తీరంలో ఇసుక దొంగల ఆగడాలు పరాకాష్టకు చేరుకున్నాయి. అధికారుల కళ్లు గప్పి, నిబంధనలను తుంగలో తొక్కుతూ కోయగూడెం పంచాయతీ పరిధిలో ఏకంగా నాల్గవ కొత్త గండి (దారి) కొట్టారు. ఒకరిద్దరు వ్యక్తుల స్వార్థం కోసం ఏకంగా గ్రామాన్నే బలిపెట్టేలా సాగుతున్న ఈ దందాపై స్థానికులు నిప్పులు చెరుగుతున్నారు.

## మాయాజాలం.. మళ్లించే పన్నాగాలు!

అధికారులను తప్పుదోవ పట్టించడంలో ఈ ఇసుక మాఫియా సిద్ధహస్తులుగా మారింది. చిన్న చిన్న వాహనదారులకు తప్పుడు సమాచారం ఇచ్చి, వాళ్లను పోలీసులకు దొరికేలా చేస్తూ.. తమ అసలు దందాను రాత్రిపూట గుట్టుగా సాగిస్తున్నారు. ఎవరూ చూడరు అనుకొని ఐటీసీ గోడకు ఆనుకొని ఉన్న పొలాల గుండా కొత్తగా 4వ దారిని సృష్టించారు. రాత్రి 10 గంటలు దాటిన తర్వాత వందలాది ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తూ నది గట్టును ధ్వంసం చేస్తున్నారు.

## కాంపౌండ్ వాల్స్ వెనుక భారీ స్కామ్!

నది నుండి తోడిన ఇసుకను నేరుగా తరలించకుండా, ఇరవేండి వెళ్లే దారిలో కుడివైపున ఉన్న భారీ కాంపౌండ్ వాల్స్ ఉన్న ప్రదేశాల్లో అక్రమంగా నిల్వ స్టాక్ చేస్తున్నారు. బయటకు తెలియకుండా గోడల చాటున ఇసుక గుట్టలు పోసి, అక్కడ నుండి రాత్రికి రాత్రే భారీ లారీలకు లోడ్ చేస్తూ సరిహద్దులు దాటిస్తున్నారు. ఇప్పటికే సారపాక బ్రిడ్జి నుండి కోయగూడెం వరకు గోదావరి గట్టుకు నాలుగు చోట్ల భారీ గండ్లు కొట్టి అధికారులకే సవాల్ విసురుతున్నారు.

## వరద వస్తే గ్రామం సర్వనాశనమే

సారపాక, తాళ్లగుమ్మూరు ఏరియాలలో అడ్డుకట్టలు ఉన్నప్పటికీ, కోయగూడెం పరిధిలో కొత్తగా తీసిన ఈ దారుల వల్ల గ్రామ ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రాబోయే వర్షాకాలంలో గోదావరి ఉధృతి పెరిగితే, ఈ అక్రమ గండ్ల ద్వారా నీరు నేరుగా గ్రామంలోకి ప్రవేశించి సర్వనాశనం అయ్యే పరిస్థితి నెలకొంది. "ఒకరిద్దరు దొంగల కోసం ఊరు ఊరంతా మునిగిపోవాలా?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

**అధికారుల హై అలెర్ట్: పీడీ యాక్ట్ తప్పదు!**

ఈ వ్యవహారంపై యంత్రాంగం అప్రమత్తమైంది. అక్రమ దారులను మూసివేయడంతో పాటు, ఈ దందా వెనుక ఉన్న సూత్రధారులపై పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాత్రి పూట నిఘా పెంచాలని, అక్రమ స్టాక్ పాయింట్లను తక్షణమే సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు




# తిరుపతమ్మ తల్లి కళ్యాణంలో పాల్గొన్న ఇమ్మడి తిరుపతిరావు

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని భీక్య తండా గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బెల్ కంపెనీ మేనేజర్ గుగులోతు రవీ నాయక్, ను దేవస్థాన నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తొగర శీను,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నవ చండీయాగం



**నేలకొండపల్లి, మహా:** మండలంలోని కొత్తకొత్తూరు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం. లో ఆదివారం నవ చండీయాగం అంగ రంగ వైభవంగా జరిగింది. తెల్లవారు జాము నుంచే దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలతో పాటు జీవరాశులు అన్ని సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతీ స్వరూపిణీ, చండీ పరాశక్తి ల నవ చండీయాగం వేద పండితులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణార్ధం, దేశ, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఆలయ ప్రధాన అర్చకులు పంతంగి పవన్ కుమార్ శర్మ తో పాటు పలువురు పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# హామీలను అమలు చేయాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 మహా:** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ జన సమితి జిల్లా ఇంచార్జీ గోపగాని శంకర్రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.... కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయించేందుకు అవసరమైతే క్షేత్ర స్థాయిలో పోరాటాలు నిర్వహించాలని సూచించారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 12 న నేలకొండపల్లి లో పార్టీ పాలేరు నియోజకవర్గ సమావేశంను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ –సమావేశం కు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ హజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్ పోరాటాల పై రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కావునా సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బీ.రాజేందర్, బెల్లంకొండ నాగేశ్వరరావు, మండడి వెంకటేశ్వరరావు. తీగ రాములు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
2-2-2026
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## గంగమ్మ తల్లి అమ్మవారి సత్రానికి కుర్చీలు వితరణ

**కారేపల్లి, మహా:** సుబ్బయ్య కుంట చెరువు ఒడ్డున వెలసిన శ్రీ గంగమ్మ తల్లి గుడికి సంబంధించిన సత్రాని లింగం బంజారా గ్రామానికి చెందిన మేకల నాగార్జున యాదవ్ తన తాత మేకల రాఘవయ్యా యాదవ్ జ్ఞాపకార్థం తో 100 కుర్చీలు బహుకరించారు. ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే గంగమ్మ తల్లి సత్రానికి నాగార్జున యాదవ్ తన తాత పేరు తో కుర్చీలు ఇవ్వడం శుభ పరిమాణం అని అన్నారు. అదే విధంగా గుడి పూర్తి కావడం కొరకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్వాహకులు ఇమ్మడి తిరుపతి రావు,వార్డ్ మెంబెర్స్ అంజయ్య,లింగమ్మ,మేకల కుమార్,వ్యాపార వేత్తలు సురేందర్ మానియార్,ఎనికే రవి, రాము,కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డగోడ ఐలయ్య, గూగులోతు సంతోష్,రామారావు, తొగర శ్రీను, కంపాటి రవి,సాగర్,పుట్ట నాగేశ్వరావు,వెంకన్న,కేతిమల సుధాకర్, కళ్యాణ్, మద్దెబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీలను స్వీప్ చేయాలి





**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి పట్టణంలోని మాధురి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సత్తుపల్లి మరియు కల్లూరు మున్సిపాలిటీల ఎన్నికల సన్నాహక సమావేశం భారీ జనసందోహం నడుమ జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్, రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ , ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ ఇతర రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు కొండా సురేఖ మాట్లాడారు. శాస్త్రీయంగా నిర్వహించిన సర్వేల ఆధారంగానే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ?-టిక్కెట్లు రాని వారు నిరుత్సాహ పడవద్దని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో తగిన గుర్తింపు మరియు పదవులు లభిస్తాయని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో అందుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి గడపకు చేరవేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సత్తుపల్లిలోని 23 వార్డులు మరియు కల్లూరులోని 20 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించాలని, రెండు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని నేతలు పిలుపునిచ్చారు. ఎన్నికలు ముగిసిన తర్వాతే ప్రజాస్వామ్య పద్ధతిలో మున్సిపల్ చైర్మన్లను ఎన్నుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలు అందిస్తూ ఎన్నికల రంగంలోకి దూకాలని ఉత్సాహపరిచారు.

# పగడాల నాగరాజును వెంటనే విడుదల చెయ్యాలి



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజును అరెస్టు అక్రమం అని మాజీ మంత్రి పువ్వడా అజయ్ కుమార్ అన్నారు. పగడాల నాగరాజును అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు పోలీసులు తరలించగా .. పోలీస్ స్టేషన్ కు చేరుకుని, పగడాల నాగరాజును కలిసి పోలీస్ అధికారులతో మాట్లాడారు. నాగ రాజు ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసే క్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తల నుండి దిషిటిబొమ్మను లాక్కునేందుకు ప్రయత్నించిన పోలీసుల తోపులాటలో ఒక పోలీస్ అధికారి గాయపడ్డాడని,దీనితో నాగరాజు పై ఒక అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఆరోపించారు.

# అశ్వారావుపేట మునిసిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

## అభివృద్ధి జరగాలంటే అధికారపార్టీతోనే సాధ్యం:మంత్రి కొండా సురేఖ



**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ ప్రజలను కోరారు. అశ్వారావుపేట శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిపిఎం పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. రైతులు, మహిళలు, పేదలు, యువతకు మేలు చేసే అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో కూడా అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో శాసనసభ్యుడు జారె ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేట అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. నూతన మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పనులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సారపాక గ్రామపంచాయతీ పాలకవర్గం కొలువుతీరిన నెల రోజుల్లోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు



**బూర్గంపహాడ్ మహా:** సారపాక మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం కొలువుతీరిన నెల రోజుల్లో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. సర్పంచ్ కిషోర్ నాయక్ కృషితో పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్ సౌకర్యం, భీమా సౌకర్యంతోపాటు వారి వేతనంలో 2000 రూపాయలు పెంచారు. పినపాక శాసనసభ్యులు :శ్రీపాయం వెంకటేశ్వర్లు సహకారంతో 2కోట్ల 90 లక్షల వ్యయంతో 62 సీసీ రోడ్లు మరియు ఈజీఎస్ గ్రాంట్ తో 60 లక్షల వ్యయంతో మరో 13 సిసి రోడ్లు, పాలకవర్గ సమావేశంలో అదనంగా ఒక కోటి 15 లక్షల వ్యయంతో మరో 23 రోడ్లు తీర్మానం చేయడం జరిగింది. దశాబ్ద కాలంలో పెండింగ్ లో ఉన్న పైపులైన్లకు ఎస్టిమేషన్ వేసి వచ్చిన నెలలోపే 60% రిపేర్లు చేయించారు. దాదాపు 103 డ్రైనేజీలకు ఎస్టిమేట్లు పంపి సాంక్షన్ చేసే దిశగా అడుగులు వేస్తుంది. డి ఏం ఎఫ్ టి గ్రాండ్ తో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను ఒక కోటి రూపాయల వ్యయంతో భాస్కర్ నగర్, సుందరయ్య నగర్ లో ఏర్పాటు. లో వోల్టేజ్ సమస్య తీరడానికి అదనంగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు మరియు వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. భద్రాచలం బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటారు. నెల రోజుల వ్యవదిలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల పట్ల పాలక వర్గాన్ని కొనియాడారు